ఈనాడు విశాఖపట్నం

సిటీ | మంగళవారం 29 ఆగస్టు 2017 | 16 పేజీలు

మీరు దిగాల్సిన రైలు...

అందుకే లేటు!



మీరు ఎక్కడి నుంచో విశాఖకు రైలులో వస్తున్నారు.. బండి శరవేగంగా విశాఖ నగర సమీపానికి దూసుకొస్తుంది. ఆ తరువాత అకస్మాత్తుగా వేగం తగ్గిపోతుంది. నెమ్మదిగా కదులుతూ... నగర శివారుల్లోకి వచ్చేసరికి ఆగిపోతుంది. పది నిమిషాలు.. ఇరవై నిమిషాలు.. ముప్పై నిమిషాలు... బండి ఎంతకీ కదలదు...

స్టేషన్లో ప్లాట్‌ఫాంలు ఖాళీ లేవేమోనని సరిపెట్టుకునేది కొందరైతే.. పట్టాల మీదనే దిగిపోయి అష్టకష్టాలు పడి రోడ్డెక్కి దొరికిన ఆటో పట్టుకుని వెళ్లేవారు మరికొందరు.

నిజంగానే స్టేషన్లో ఫ్లాట్‌ఫాంలు ఖాళీగా ఉండడం లేదా...?

అందుకే శివారు ప్రాంతాల్లో రైళ్లను నిలిపేస్తున్నారా....?

కానేకాదని 'ఈనాడు' క్షేత్రస్థాయిలో పరిశీలనలో తేలింది. ఆయా ఫ్లాట్‌ఫారాల్లోని దుకాణాలవారితో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకున్న ఓ అధికారి తీరు కారణంగానే రైళ్లు ఆలస్యమవుతున్నట్టు స్పష్టమైంది...

ఆ కథేమిటో... ప్రయాణిలను ఇబ్బందులకు గురి చేస్తున్న వైనమేమిటో... మధ్యపేజీల్లో

ప్రతీచోటా నిఘా కన్ను



ప్రజా భద్రత చట్టం అమలుకు చర్యలు

ఈనాడు - విశాఖపట్నం

నగర పరిధిలో ప్రయివేటు భవనాల్లో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలు.... 10,287..

ప్రజా భద్రత చర్యల అమలు చట్టం ప్రకారం నిత్యం వందమంది రాకపోకలు సాగించే ప్రతీ సంస్థా తప్పనిసరిగా నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలి..

నగరంలో చూస్తే.. వాటి సంఖ్య బాగా తక్కువగానే ఉంది. గతంలో పోలీసులు బహుళ అంతస్థులవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి మరీ వాటి ఆవశ్యకతను వివరించారు. అయినా కొంతమందే స్పందించారు.

ప్రస్తుతం నేర సంఘటనలు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో నిఘా కెమెరాల అంశం మరోసారి తెరపైకి వచ్చింది.

నగరంలో నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజాభద్రత చర్యలు అమలు చట్టం - 2013ను పకడ్బందీగా అమలు చేయాలని పోలీసులు నిర్ణయించారు. ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాల్సి ఉందో విస్తృత కసరత్తు చేస్తున్నారు.

ఇదీ చట్టం...: ✦ నేరాలను నిరోధించేందుకు.. కీలకమైన సాక్ష్యాధారాల కోసం నిఘా కెమెరాల వ్యవస్థను విస్తృతంగా ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం 2013లో ప్రజాభద్రత చర్యల అమలు చట్టం అమల్లోకి తెచ్చింది.

✦ నిత్యం వందమంది రాకపోకలు సాగించే ప్రతీ సంస్థా తప్పనిసరిగా నిఘ కెమెరాలను ఏర్పాటు చేయాలి. అందులో నమోదయ్యే దృశ్యాలను కనీసం 30 రోజులపాటు భద్రపరచాలి.

✦ ప్రభుత్వ ఏజెన్సీలకు ...మిగతా 7లో

సిట్ గడువు

మరో నెల పొడిగింపు?

న్యూస్‌టుడే, వన్‌టౌన్: భూ కుంభకోణాన్ని నిగ్గు తేల్చేందుకు ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గడువును మరో నెల రోజుల పాటు ప్రభుత్వం పొడిగించినట్లు తెలిసింది. రెండు నెలల పాటు గడువునిస్తూ జూన్ 20న ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అదే నెల 28 నుంచి సిట్ తన కార్యకలాపాలను ప్రారంభించింది. ప్రభుత్వం ఇచ్చిన గడువు ఈ నెల 28వ తేదీ సోమవారంతో ముగిసింది. ప్రతీ కేసును లోతుగా పరిశీలించాల్సిన దృష్ట్యా మరో రెండు నెలలు గడువు పొడిగించాలని పదిరోజుల క్రితమే సిట్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనికి సంబంధించి సోమవారం రాత్రి వరకూ అధికారికంగా ఎలాంటి ఆదేశాలు వెలువడలేదు. ప్రభుత్వ ఉన్నతాధికారులు మరో నెలరోజుల పాటు గడువు పొడిగిస్తామంటూ సందేశం పంపినట్లు సమాచారం. మౌఖిక ఆదేశాలు రావడంతో సిట్ తన విచారణను కొనసాగిస్తోంది.

ముసురు

✦ జిల్లా అంతటా వర్షాలు
✦ గిరిజన ప్రాంతంలో భారీగా..
✦ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన కలెక్టర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో మరో 24 గంటల వరకూ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తుపాను కేంద్రం చేసిన హెచ్చరికలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఆదివారం నుంచి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. గిరిజన ...మిగతా 7లో



సింహాచలం అప్పన్న క్షేత్రంపై కమ్ముకున్న ముసురు

నడిరోడ్డుపై ఎ.ఎస్.ఐ. వీరంగం

2లో

ముడసర్లోవ పార్కులో..

1920 నాటి విశాఖ!

మధ్య పేజీల్లో...

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్

(వివరాలు 7వ పేజీలో)

యువకుడిపై కత్తితో దాడి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాల్లో జరిగిన ఘర్షణ ఓ యువకుడి కత్తిపోట్లకు దారితీసింది. ఎంవీపీ పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. శివాజీపాలెం రాజీవ్‌నగర్ వద్ద ఆదివారం రాత్రి వినాయక ఉత్సవాల వద్ద స్థానికులైన రవి, సంతోష్‌తో పాటు పలువురు యువకులు ఘర్షణకు పాల్పడ్డారు. రవిపై సంతోష్‌తో పాటు పలువురు కత్తితో దాడి చేయడానికి వస్తుండగా శ్యామ్‌కుమార్ అనే యువకుడు అడ్డుపడ్డాడు. ఈ సంఘటనలో మధ్యలో వచ్చిన శ్యామ్‌కుమార్ కత్తిపోట్లకు గురయ్యాడు. అక్కడున్న వారు వైద్యం కోసం ఓ కార్పొరేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఆరోగ్య పరిస్థితి బాగుందని తెలిసింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సి.ఐ మళ్ల మహేష్ హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. శ్యామ్‌కుమార్ ఓ కార్పొరేటు ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు.

నడిరోడ్డుపై ఎ.ఎస్.ఐ. వీరంగం

ఘటనపై విచారణకు సీపీ ఆదేశం



నడిరోడ్డుపై కారును నిలిపేసిన ఎ.ఎస్.ఐ.

ఈనాడు, విశాఖపట్నం: మహారాణిపేట ఏఎస్ఐ వి. మురహరిరావు ద్వారకానగర్ కూడలి వద్ద సోమవారం మధ్యాహ్నం కొందరు యువకులపై వీరంగం చేశారు. ఆయన డైమండ్‌పార్కు ప్రాంతం నుంచి బస్టాండు వైపు వెళ్తుండగా ద్వారకానగర్ కూడలి వద్ద రెడ్ సిగ్నల్ పడింది. అయినా ఆగకుండా ముందుకొచ్చేశారు. బస్టాండువైపు నుంచి గురుద్వారా వైపు వెళ్లేవారు గ్రీన్ సిగ్నల్ పడడంతో ముందుకు కదిలారు. ఈ క్రమంలో ఓ యువకుడు ఎ.ఎస్.ఐ. మురహరిరావు కారును ఢీకొట్టాడు. వెంటనే నడిరోడ్డుపై కారును ఆపేసిన ఆయన ఆగ్రహంతో విరుచుకుపడ్డారు. అసభ్యపదజాలంలో తిట్టడంతో మిగిలినవారు కూడా ఆయన్ను వారించారు. రెడ్ సిగ్నల్ పడినప్పటికీ ఆపకుండా ముందుకొచ్చి ప్రమాదానికి కారణమై కూడా యువకులను నిందించడం ఏమిటని ప్రశ్నించారు. తాను ఎస్.ఐ.నని, తన మీదకే వస్తారా? అంటూ ప్రశ్నించినవారిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో అందరూ వెనక్కి తగ్గారు. ఈ ఘటనతో కూడలిలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్‌లో ఉండిపోయిన భాజపా బి.జె.వై.ఎం. జాతీయ కార్యవర్గ సభ్యుడు ఆడారి కిషోర్ ఆయన వద్దకు వచ్చి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించవద్దంటూ కోరారు. ఆయనపైనా ఏఎస్ఐ దురుసుగా ప్రవర్తించారు. దీంతో ఆయన నడిరోడ్డుపై కారును నిలిపివేసిన ఫొటోల్ని తీసి నేరుగా సీపీకి పంపి సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన సీపీ యోగానంద్ ఆ ఫొటో ఆధారంగా తనిఖీ చేయించగా ఆయన ఎస్.ఐ. కాదని, మహారాణిపేట స్టేషన్ ఎ.ఎస్.ఐ. అని తేలింది. ఈ ఘటనపై విచారణ చేయాలని ద్వారకా ఏసీపీ రామచంద్రరావుకు సూచించారు. కారును నడిరోడ్డుపై ఆపేసి వివాదానికి దిగిన సదరు ఎ.ఎస్.ఐ.పై చర్యలు తీసుకోబోతున్నట్లు సీపీ యోగానంద్. ఫిర్యాదుదారుడైన కిషోర్‌కు ఎస్.ఎం.ఎస్. పంపారు.



ప్రమాదాలు అధికంగా జరిగే సత్యంకూడలి

కానరాని రక్షణ చర్యలు

ఆచరణకు నోచుకోని అధికారుల హామీలు

ముఖ్య కూడళ్లలో.. చీకటి ప్రమాదాలు

గురుద్వారా, న్యూస్‌టుడే

సత్యంకూడలి నుంచి తాటిచెట్లపాలెం వరకు జాతీయ రహదారిపై గల కూడళ్లు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ట్రాఫిక్ సిబ్బంది లేని సమయాల్లో ఎలాంటి రక్షణ చర్యలు కానరావడం లేదు. తెల్లవారుజామున, రాత్రి పది దాటిన తర్వాత ఈ కూడళ్లలో సిగ్నల్ వ్యవస్థ పనిచేయకపోవడంతో ఆ సమయాల్లోనే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. సత్యం, గురుద్వారా, అక్కయ్యపాలెం, పోర్టు స్టేడియం, తాటిచెట్లపాలెం కూడళ్లలో నిత్యం వేలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వీటిలో కొన్నింట సిగ్నల్ వ్యవస్థ లేదు. మరికొన్నిచోట్ల చీకటి రాజ్యమేలుతుంది. రాత్రి సమయాల్లో అటుగా వచ్చే భారీ వాహనాల్ని గమనించక చిన్న వాహనాలు ఢీకొని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ తరహా ప్రమాదాలు ఎక్కువగా అక్కయ్యపాలెం, పోర్టు ఆసుపత్రి దరి కూడళ్లలో జరుగుతున్నాయి. మధ్యలో ఉండాల్సిన హైమాస్ట్ దీపాలు రహదారికి మూలన ఉండటంతో వెలుగులు అంతంతమాత్రమే. గత రెండేళ్లలో ఈ కూడళ్లలో జరిగిన రహదారి ప్రమాదాల్లో 12 మంది వరకు మృత్యువాత పడ్డారు. జీవీఎంసీ, ట్రాఫిక్, ఆర్‌ఎండ్‌బీ, ఎన్‌హెచ్ఐఎ విభాగాల అధికారుల సమష్టి కృషి కానరావట్లేదు.

ప్రమాదాలు తెచ్చిపెడుతున్న పచ్చదనం : జాతీయ రహదారిపై విభాగినుల మధ్య పెంచుతున్న పచ్చదనం వాహనదారులకు ప్రమాదాలు తెచ్చిపెడుతోంది. అందులో మొక్కలు ఏపుగా పెరగడంతో అవతల రహదారి కానరావడం లేదు. దీంతో అటు నుంచి ఏ వాహనం వస్తుందో తెలుసుకోలేని పరిస్థితి. సిగ్నల్ వ్యవస్థ లేని సమయంలో అతి వేగంతో వాహనాల్ని గమనించకుండా రావడంతో ఇరు వాహనాలు ఢీకొని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఒక్కోమారు వాహనదారులు ప్రాణాలు కూడా కోల్పోవాల్సి వస్తోంది. ఈ ఐదు కూడళ్లలో ఇదే మాదిరి పరిస్థితి ఎదురవుతోంది. ఉదయం 7 లోపు రాత్రి 10 దాటిన తర్వాత సిగ్నల్ వ్యవస్థ పనిచేయదు. ఆ సమయాల్లోనే సరుకులు తరలించే భారీ వాహనాలు, లారీలు, ట్రాలర్లు వస్తుంటాయి. ఆ సమయాల్లో మితిమీరిన వేగంతో వాహనాలపై వెళ్లడంతో ఢీకొని మృత్యువాత పడుతున్నారు. కూడలి ప్రదేశంలో ఉన్న మొక్కల్ని అవతలి రహదారి కనబడే విధంగా చేస్తే కొంత వరకు ప్రమాదాల్ని నియంత్రించవచ్చు.

	2016లో			2017లో (ఇప్పటివరకు)		
కూడలి	ప్రమాదాల సంఖ్య	మృతులు	క్షతగాత్రులు	ప్రమాదాల సంఖ్య	మృతులు	క్షతగాత్రులు
సత్యంకూడలి	10	1	9	6	0	3
గురుద్వారా	24	1	21	13	0	12
పోర్టుఆసుపత్రి	17	4	12	8	2	6
తాటిచెట్లపాలెం	16	2	9	3	1	0
అక్కయ్యపాలెం	6	1	3	0	0	0
మొత్తం	73	9	54	30	3	21

సిగ్నల్ వ్యవస్థ లేని పోర్టు ఆసుపత్రి కూడలి



కానరాని ప్రమాద సూచిక బోర్డులు: ప్రమాదాలు జరగకుండా వాహనాదారులకు సూచించే బోర్డులు కూడా లేవు. ఒక్కో చోట సిగ్నల్ వ్యవస్థ లేదు. అధిక శాతం ప్రమాదాలు జరిగే పోర్టు ఆసుపత్రి కూడలిలో సైతం అసలు సిగ్నల్ వ్యవస్థ లేదు. రాత్రి సమయాల్లో ఆ కూడలిలో చాలా రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయి. కూడలి అంతా చిమ్మచీకటిగా ఉంటుంది. ఎటు నుంచి ఏ వాహనం వస్తుందో తెలియని పరిస్థితి. రహదారి దాటేందుకు ప్రయత్నించిన పాదచారులు వాహనాల్ని ఢీకొని ప్రాణాలు వదిలారు.

అవగాహన కల్పిస్తున్నాం



జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలపై అవగాహన కలిగిస్తున్నాం. ఇందులో భాగంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. రహదారిపై చిన్న దూరంలో మలుపు ఉంటే అడ్డదారిలో వచ్చేస్తుంటారు. దీంతో వెనుక వచ్చిన వాహనాల్ని గమనించక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కూడళ్లలో రహదారి దాటేటపుడు వాహనాల్ని గమనించాలి. **- భరత్‌కుమార్‌రాజు (నాల్గవ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ)**

నిమజ్జనోత్సవంలో తోపులాట

ఎండాడ, న్యూస్‌టుడే: వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ఎండాడ బీసీ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి గ్రామ యువకుల మధ్య తోపులాట నెలకొంది. విశాఖ నగర శివారు ప్రాంతాల్లో అతి పెద్దగ్రామమైన ఎండాడ ఇటు ఆరిలోవ, అటు పీఎంపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నందున ఎవరూ దృష్టి సారించపోవడంతో అల్లరి మూకలు చెలరేగిపోతున్నాయి. కొందరు మద్యం తాగి వీరంగం సృష్టించడంతో గ్రామంలో తరచూ అశాంతి నెలకొంటోంది. నిమజ్జనోత్సవంలో కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని స్థానికులు పేర్కొన్నారు. ఈ ఉత్సవంలో తమ అభిమాన తారలు నటించిన చిత్రాల పాటలు వేయాలని రెండు వర్గాలు పట్టుబట్టడంతో వాగ్వాదం నెలకొంది. ఒక దశలో వివాదం తారస్థాయికి చేరుకోవడంతో గ్రామ పెద్దలు జోక్యం చేసుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు. ఈ ఘటనలో ఊరేగింపునకు ఉపయోగించిన వ్యాన్ స్వల్పంగా ధ్వంసమైంది.

ఈపీడీసీఎల్ ఒప్పంద కార్మికుల నిరసన

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: సెప్టెంబరు 30వ తేదీలోగా విద్యుత్ ఒప్పంద కార్మికుల సమస్యలను పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ విశాఖ ప్రాంతీయ అధ్యక్షుడు ఆర్‌కేఎస్‌వీ కుమార్, గౌరవాధ్యక్షుడు జీఎస్ రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం గ్రీన్‌పార్కు హోటల్ ఎదురుగా ఉన్న ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో అధికారులకు సమ్మె నోటీస్ అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలో పనిచేస్తోన్న 25వేల మంది ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాన్నారు. అక్రమంగా తొలగించిన కాంట్రాక్టు కార్మికులందరినీ తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరారు.



ఈపీడీసీఎల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఒప్పంద కార్మికులు

ముచ్చటైన రూపం... లోగిలిలో మురిపెం...



వెంకటేశ్వర నగర్‌లో.. ▲



ఎమ్వీపీ కాలనీలో.. ➤

ఒక్కో మండపం ఒక్కో తీరు... అన్నింటా కొత్త ఆలోచనల కొలువే! వినాయక మండపాల్లో కొన్ని భిన్న ఆకారాల్లో తీర్చిదిద్దారు. జాతీయ జెండాతో ఓ మండపాన్ని అలంకరించగా.. పెద్దపెద్ద మెట్లతో కూడిన భవంతిలా మరోదాన్ని నిర్మించారు. ఇలా నగరంలో గణేష్ ఉత్సవాల్లో యువత ఉత్సాహం.. మనం ప్రత్యేకంగా నిలవాలనే కాంక్ష కనిపిస్తూ.. భక్తులను ఆకట్టుకుంటున్నారు.



పందిమెట్ట కూడలిలో..



అప్పుఘర్ సమీపంలో..



జ్ఞానాధిపతి పుస్తక పఠనం



శయన గణపతిగా సేదతీరుతూ...



ఉద్ధరిణిపై కొలువుదీరి...




పట్టు వస్త్రాల్లో నవ శోభితుడై..

పంచలోహాల్లో ఒదిగిన చిట్టి గణపతి ప్రతిమలు చూస్తుంటే ఎవరికైనా ముచ్చటేస్తుంది. రాగి, ఇత్తడి, వెండి తదితర లోహాల మిశ్రమంతో గజాననుడి రూపాలను తీర్చిదిద్దారు. వీటిలో సంగీత గణపతి శ్రేణి అందరినీ ఆకట్టుకుంటోంది. నృత్యం చేస్తూ.. సన్నాయి వాయిస్తూ.. డోలుపై దరువేస్తూ.. ఇలా పలు రూపాల్లో ఉన్న వినాయక విగ్రహాలను సీతమ్మధారకు చెందిన వైదేహి సేకరించారు. వాటిని హిమాలయాల్లోని మానస సరోవరం నుంచి తెచ్చిన రాళ్లమధ్యలో పెట్టి నిత్యం పూజిస్తుంటారు.

–ఈనాడు, విశాఖపట్నం



దాండియా ఆటలు ఆడ...



కాళీయ మర్దనుడిగా..



గణపతులకు పూజచేస్తున్న వైదేహి

అయ్యో ఎంతటి 'ఘోరం'?

తలకు తీవ్రగాయమై 'రక్షించండి.. రక్షించండి..' అని అరుస్తూ...

ఈనాడు, విశాఖపట్నం

ఓ పెద్దాయన హడావుడిగా బీచ్‌రోడ్డు దాటేస్తున్నాడు. ఇంతలో వేగంగా వచ్చిన కారు ఆయన్ను బలంగా ఢీకొట్టింది. పట్టపగలే నడిరోడ్డుమీద ఇంతటి జరగడంతో అక్కడున్న జనాలంతా క్షణాల్లో క్షతగాత్రుడి వద్దకు పరుగులు తీశారు. రక్తపు మడుగులో కొట్టుకుంటున్న అతన్ని రక్షించేందుకు విశ్వప్రయత్నం చేశారు. కొందరు అంబులెన్సుకు ఫోన్‌చేశారు. ఇంకొందరు పోలీసులకు సమాచారమిచ్చే పనిలో పడ్డారు. అంతలోనే అది ఓ టీవీ సీరియల్ షూటింగ్ అని తెలిసి అంతా అవాక్కయ్యారు. "ఎంత కంగారు పడిపోయామో కదా?!" అంటూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. ఇదీ సోమవారం బీచ్‌రోడ్డులో చోటుచేసుకున్న "ఘోరం" కథ!! ఈ సీరియల్‌ను ఈటీవీలో ప్రసారం చేసేందుకు బుల్లితెరకెక్కిస్తున్నారు. ఈ సీన్‌లో శ్రీనివాస్, సంగీతలు నటించారు. కోల నాగేశ్వరరావు దర్శకత్వం వహించారు.



వాహనం ఢీకొట్టడంతో రోడ్డుపై పడిపోతూ...





చుట్టుపక్కల వారంతా ఒక్క ఉదుటున వస్తూ..



ఏవండీ... కళ్లు తెరవండి.. స్పృహలోకి రండి..



అంబులెన్సును పిలవండి ప్లీజ్...



సీన్‌ను మళ్లీ చేసేందుకు ప్రయత్నిస్తూ...



నటీనటులు సంగీత, శ్రీనివాస్‌లకు సూచనలిస్తున్న దర్శకుడు నాగేశ్వరరావు

రాకపోకలకు నిత్యం అవస్థలే

'ఈనాడు' వాట్సాప్‌కు స్థానికుల ఫిర్యాదులు

తారురోడ్డు ఏర్పాటు చేయాలి

ఎండాడ, న్యూస్‌టుడే: **సమస్య:** దసపల్లా లేఅవుట్(ఎండాడ)లో ఓ ప్రధాన రహదారిని అభివృద్ధి చేయకపోవడంతో ఆ మార్గం బురదమయంగా తయారైంది. ఈ దారిలోనే పాఠశాల ఉండడంతో రహదారిపై ప్రయాణించేటప్పుడు జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నారు. **- మురళీకృష్ణ, స్థానికుడు**


బురదమయంగా తయారైన రహదారి

సమాధానం: దసపల్లా లేఅవుట్ ప్రాంతాల్లో దశలవారీగా రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. సమస్యను పరిష్కరించి రహదారి అభివృద్ధి చేస్తాం. **- పీఎం సత్యవేణి, జోన్-I కమిషనర్**

మందుబాబులతో అవస్థలు


రహదారిపై పగిలిన మద్యం సీసాలు

సమస్య: సాగర్‌నగర్ నుంచి శిరుగుడినగర్‌కు వెళ్లే మార్గంలో మందుబాబులు తాగిన సీసాలు రోడ్లపై పగులగొట్టడంతో రాత్రి వేళ రహదారిపై ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నాం. ఇదే మార్గంలో మద్యం దుకాణం ఉండడంతో సమస్య ఏర్పడుతోంది. **- నరేంద్రకుమార్**

సమాధానం: బీచ్ పెట్రోలింగ్ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. **- ఆరిలోవ పోలీసులు**

స్పందించారు.... పరిష్కరించారు

స్పందనకు వందనం

ఎండాడ, న్యూస్‌టుడే: దసపల్లా లేఅవుట్(గొల్లల ఎండాడ) కాలనీ ఏర్పడి రెండు దశాబ్దాలు కావస్తున్నా పార్కును అభివృద్ధి చేయకపోవడంతో కాలనీ వాసులకు ఆహ్లాదం దూరమైంది. దీనిపై గత నెలలో 'ఈనాడు' వాట్సాప్ సమస్యల్లో ప్రచురించగా జీవీఎంసీ స్పందించి రూ.19లక్షలు కేటాయించింది. పార్కు అభివృద్ధి పనులు సోమవారం నుంచి ప్రారంభించడంతో సమస్య పరిష్కారమైంది.





గెడ్డలు, కాల్వల్లో పూడికల తొలగింపు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రాంతంలోని కాల్వలు, గెడ్డల్లో మట్టికుప్పలు పేరుకుపోవడం వల్ల నీరు నిలిచిపోయి దోమలు రాజ్యమేలుతున్నాయి. వీటివల్ల ఆయా ప్రాంతాల్లో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై ఈనెల 10న 'కదలని మురుగు, వదలని దోమలు' శీర్షికన ఈనాడులో కథనం వెలువడడంతో జీవీఎంసీ అధికారులు స్పందించారు. గెడ్డలు, కాల్వల్లోని మట్టి పూడికలను జేసీబీ సాయంతో తొలగించి మురుగునీటి పారుదల సక్రమంగా సాగేలా చర్యలు తీసుకున్నారు.


భీమిలిలోని గెడ్డల్లో పూడికలు తీయిస్తున్న దృశ్యం

మీరూ.. స్పందించండి

99 12 22 22 47
98 49 57 08 52

పీఎం పాలెం, మధురవాడ, కొమ్మాది, ఎండాడ, సాగర్‌నగర్ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి 'ఈనాడు' తోడుగా ఉంటుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యల చిత్రాలను తీసి, వివరాలను క్లుప్తంగా రాసి దిగువ వాట్సప్ నెంబర్లలో ఏదో ఒకదానికి మీ పేరుతో సహా పంపడమే.

భీమిలి

గీతం వేదికగా ఏఐయూ టెన్నిస్ పోటీలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం వర్సిటీ వేదికగా డిసెంబరు నుంచి దక్షిణ మండల అంతర్ వర్సిటీల టెన్నిస్(మహిళల) పోటీలు నిర్వహించనున్నట్లు గీతం క్రీడా విభాగం కార్యదర్శి కె.రామకృష్ణారావు సోమవారం తెలిపారు. భారత విశ్వవిద్యాలయాల సంఘం అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్(ఏఐయూ) సూచనల మేరకు దక్షిణాది రాష్ట్రాల్లోని వర్సిటీలకు సంబంధించి ఈ పోటీలు నిర్వహించనున్నామన్నారు. వర్సిటీలు తమ జట్ల వివరాలను అక్టోబరు 30లోగా అందజేయాలన్నారు.

తెదేపా శ్రేణుల విజయోత్సవం


భీమిలి చిన్నబజారు కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న తెదేపా నాయకులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించిన నేపథ్యంలో నియోజకవర్గంలో తెదేపా శ్రేణులు మిన్నంటిన ఉత్సాహంతో సోమవారం విజయోత్సవం నిర్వహించాయి. భీమిలి డివిజన్ తెదేపా అధ్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యంలో తెదేపా కార్యకర్తలు భీమిలి గంటస్తంభం కూడలి నుంచి బ్యాంక్‌కాలనీ కూడలి వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. చిన్నబజారు కూడలి వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

పీఎంపాలెం: నాల్గోవార్డు తెదేపా నాయకులు పీఎంపాలెంలో సంబరాలు జరుపుకొన్నారు. మిఠాయిలు పంచుకుని బాణసంచా కాల్చారు. వార్డు అధ్యక్షుడు జి.సన్యాసిరావు, మాజీ కార్పొరేటర్ ఎం.సోంబాబు, సీనియర్ నాయకులు జి.ఆనందబాబు, ఈఎన్ఎస్.చంద్రరావు, జిల్లా కమిటీ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, వార్డు కార్యదర్శి పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది: 4వార్డు తెదేపా కార్యాలయంలో వార్డు అధ్యక్షుడు సన్యాసిరావు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకొన్నారు. కేకు కోసి మిఠాయిలు పంచిపెట్టారు. సోంబాబు, బోయిశ్రీను, షేక్‌జహనారా, దాసరిశ్రీనివాస్, బోయిరమాదేవి, కె.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: నంద్యాల ప్రజలు అభివృద్ధికే ఓటు వేశారని భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోరాడ నాగభూషణరావు అన్నారు. సోమవారం వేములవలస కూడలిలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్ని తెదేపా అభ్యర్థి విజయంలో భాగస్వామ్యులైన మంత్రి గంటా శ్రీనివాసరావుకు మండల పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

తగరపువలస: తగరపువలస పట్టణ తెదేపా అధ్యక్షుడు కొప్పల రమేశ్ ఆధ్వర్యంలో తెదేపా కార్యాలయంలో ఆపార్టీ శ్రేణులు విజయోత్సవం నిర్వహించాయి. తెదేపా ప్రధానకారదర్శి మద్దుల దేవుళ్లు, సీనియరు నాయకులు బడిగంటి నీలకంఠం, చిలకా నర్సింగరావు, కోసూరు రాంబాబు, జీరు ఆదిబాబురెడ్డి, తమ్మిన సూరిబాబు, రవ్వ వెంకటరావు, వాడ్రలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


మధురవాడ: కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు

పద్మనాభం : మండల తెదేపా అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. 2019లో జరగనున్న ఎన్నికల్లోనూ ఓటర్లు తెదేపాకే పట్టం కడతారని మండల పార్టీ అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్ అన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, సర్పంచులు, ఎమ్పీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ: నగర బీసీసెల్ అధ్యక్షుడు పోతిన వెంకటరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేకు కోసం ఒకరికొకరు అభినందనలు తెలుపుకొన్నారు. వెంకటరావు మాట్లాడుతూ నంద్యాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధికి అక్కడి ప్రజలు పట్టం కట్టారన్నారు.

సాగర్‌నగర్: జీవీఎంసీ ఆరోవార్డు పరిధి ప్రాంతాల్లో వార్డు తెదేపా అధ్యక్షుడు సీహెచ్.గోపి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకొన్నారు. సాగర్‌నగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆనందోత్సాహాల నడుమ కేకు కత్తిరించి బాణసంచా కాల్చారు. వృద్ధులకు, చిన్నారులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. బి.దొరబాబు, కె.వీర్రాజు, యు.చిన్నగోపి, ఎస్.మంగాదేవి, పలువురు భాజపా నాయకులు పాల్గొన్నారు.

అడివివరం: అడివివరం సహకార సంఘం అధ్యక్షుడు కర్రి స్వామి ఆధ్వర్యంలో స్థానిక కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కేకు కత్తిరించి హర్షం వ్యక్తం చేశారు. తెదేపా గెలుపునకు కృషి చేసిన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు రాజనాల సత్తిబాబు, కోరాడ ఈశ్వరరావు, ఎం.సూరిబాబు, నాయకుడు గుసిడి శంకర్రావు, ఎస్.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.


సాగర్‌నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ...

31లోగా ప్రవేశపరీక్ష ఫలితాల విడుదల

వచ్చే నెల 7, 8 తేదీల్లో కౌన్సెలింగ్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం వర్సిటీలో బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశానికి సోమవారం నిర్వహించిన ప్రవేశపరీక్షకు విశేష స్పందన లభించిందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.కనకలక్ష్మి తెలిపారు. ఫలితాలను ఈ నెల 31లోగా విడుదల చేస్తామన్నారు. మొదటి పది ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామన్నారు. 11 నుంచి 20 ర్యాంకర్లకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తామన్నారు. వచ్చే నెల 7, 8 తేదీల్లో కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు.

గోవుల అక్రమ రవాణాపై కేసు నమోదు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఓ మినీ వ్యాన్‌లో 16వ జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న గోవులను గుర్తించిన గో సంరక్షణ సభ్యులు ఆనందపురం పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా బుడుమూరు నుంచి వేరే ప్రాంతానికి మినీ వ్యాన్‌లో తరలిస్తున్న 10 గోవులను విజయనగరం ప్రాంతానికి చెందిన గోసంరక్షణ సొసైటీ సభ్యులు వెల్లంకి వద్ద గుర్తించారు. మినీవ్యాన్ డ్రైవర్‌ను గోసంరక్షణ సభ్యులు ప్రశ్నించగా ఎటువంటి ఆధారాలు చూపలేదు. అక్రమ తరలింపుగా గుర్తించి సొసైటీకి చెందిన యాని కృష్ణ ఫిర్యాదు చేయడంతో గోవులను, మినీ వ్యాన్‌ను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గణేష్ వెల్లడించారు. గోవులను సింహాచలంలోని గోశాలకు తరలించినట్లు పేర్కొన్నారు.

ఎండాడ వార్తల సమాహారం

ఎండాడ, న్యూస్‌టుడే:

- ★ ఎండాడలో సంపత్ వినాయగర్ యూత్ ఆధ్వర్యంలో సుమారు 3వేల మందికి అన్నసమారాధన చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఎండాడ ప్రాంతానికి చెందిన మజ్జి మురళీకృష్ణ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.
- ★ ఎండాడ ముబారక్ కాలనీలో ఉన్న మొహ్మదీ మసీద్‌లో మూడు రోజులుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో హైదరాబాద్, గుజరాత్, ముంబయి వంటి ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ముస్లింలు తరలివచ్చారు.
- ★ కురుస్తున్న వర్షాల కారణంగా గెడ్డలు పొంగి ప్రవహించాయి. ఎండాడ జాతీయ రహదారిపై, ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో, దసపల్లా లేఅవుట్ నుంచి సాగర్‌నగర్‌కు వెళ్లే మార్గంలో వాననీరు ప్రవహించడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు.
- ★ ఎండాడలో ఎన్టీఆర్ సుజల పథకం నేటికీ అమలుకు నోచుకోలేదు. ఈ పథకం ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.
- ★ ఎండాడ, గొల్లల ఎండాడ, రాజీవ్‌నగర్ ప్రాంతాల్లోని పందిళ్లలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.
- ★ ఆరోవార్డు పరిసర ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయాలని జ్వరపీడితులు కోరుతున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు జ్వరాల బారిన పడడంతో ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయించి వ్యయప్రయాసలకు లోనవుతున్నట్లు పలువురు వాపోతున్నారు.

భీమిలి

నేటి నుంచి ఉచిత యోగా తరగతులు

కొమ్మాది, న్యూస్‌టుడే: యోగభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత యోగా తరగతులు నిర్వహించనున్నామని యోగా గురువు పైడంనాయుడు తెలిపారు. నేటి నుంచి కొమ్మాది ఆశీర్వాద్ నిలయం నందు ఉదయం 5:30 గంటల నుంచి 6:30 గంటల వరకు, సాయంత్రం 5:15 గంటల నుంచి 6:15 గంటల వరకు, పీఎంపాలెంలో ఉదయం 10:15 గంటల నుంచి 11:15 గంటల వరకు యోగాసనాలు నేర్పించనున్నామని ఔత్సాహికులు ముందుగా 98666 21269 చరవాణి ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

తెరపై ఈనాడు

తాతా– జయ జానకి నాయక
సప్తగిరి– ఆనందోబ్రహ్మ
గణేశ్– నేనే రాజు నేనే మంత్రి
దుర్గ (మధురవాడ) వివేకం



భీమిలిలో నివాస ప్రాంతాల్లేని చోట్ల జీవీఎంసీ కొత్త రోడ్ల నిర్మాణాల వెనుక ఆంతర్యమేమిటని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. భీమిలిలో జనావాసాలు కలిగిన పలు ప్రాంతాల్లోని రోడ్లు గోతులు పడటంతో ఆయా మార్గాల్లో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. పలు కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయి. వీటికి మరమ్మతులు చేయాలని ప్రజావాణి కార్యక్రమాల్లో ఆయా ప్రాంతీయులు అర్జీలు పెట్టుకుంటున్నా యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ప్రజాహితానికి విరుద్ధంగా తమకు నచ్చిన ప్రాంతాల్లో రూ.లక్షలు కుమ్మరించి కొత్తగా తారురోడ్లు నిర్మించడమేమిటని పలువురు ఆరోపిస్తున్నారు.

– న్యూస్‌టుడే, భీమునిపట్నం


భీమిలి కృష్ణాకాలనీ నుంచి జనావాసాల్లేని ప్రాంతం మీదుగా ఏత కుమ్మరిపాలేనికి వేసిన తారురోడ్డు

ఎవరి బాగు కోసం ఈ రహదారులు

నిర్మానుష్య ప్రాంతాల్లో తారు రోడ్ల నిర్మాణం

జనావాసాలున్న చోట మరమ్మతులకే పరిమితం

అతుకుల బొంతల్లా కీలకమైన రోడ్లు

భీమిలిలో జనావాసాల్లో పలుచోట్ల దెబ్బతిన్న రోడ్లను అతుకులతో సరిపెడుతున్నారు. ఇక్కడ పోలీస్‌స్టేషను నుంచి డైట్ కూడలి, నేరెళ్లవలస కూడలి నుంచి చిన్నబజారు రోడ్డు, బీచ్ రోడ్డు, ఇతర చిన్నపాటి రోడ్లు ఉన్నాయి. వీటన్నిట్లోనూ నిత్యం వాహనాలు తిరుగుతూ రద్దీగా ఉంటాయి. తారురోడ్డు నిర్మించిన అయిదేళ్లలోపు పాడవుతోంది. దాన్ని మళ్లీ కొత్తరోడ్డుగా తీర్చిదిద్దాలి. ఈ ప్రాంతంలో రోడ్లు వేసి పదేళ్లు గడిచి గతుకులమయం అయినప్పటికీ ప్యాచ్‌వర్క్ మాత్రమే చేస్తున్నారు. పలుచోట్ల ఇంకా గోతులున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. ఈ రోడ్లలో ప్రయాణించే వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు.


భీమిలి ప్రధాన రహదారి గోతులకు ప్యాచ్‌వర్క్ చేసిన దృశ్యం

ఇదేం చోద్యం సారూ!

భీమిలి ప్రాంతంలోని శివార్లలో ఇటీవల పది ప్రయివేటు లేఅవుట్లు వెలిశాయి. ఇందులో ఏతకుమ్మరిపాలెం, గొల్లలపాలెం, మామిడిపాలెం ప్రాంతాల్లోని ప్రయివేటు వ్యవసాయ భూములను రియల్టర్లు కొనుగోలుచేసి లేఅవుట్లు నిర్మిస్తున్నారు. దారీతెన్నూలేని ఈ లేఅవుట్లకు గిరాకీ వచ్చేందుకే ఆయాచోట్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నారని ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇప్పటి వరకు రూ.50 లక్షలతో నిర్మించిన నాలుగు రోడ్ల వెంబడి జనావాసాలు లేకపోవడంతో వీటిని ఏ కారణంచేత నిర్మించారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. శివారు ప్రాంతాలకు భీమిలితో దగ్గర దారి కల్పించేందుకు ఈ లింక్ రోడ్లకు ప్రాధాన్యం ఇస్తున్నామని అధికారులు సర్ది చెబుతున్నా లేఅవుట్లకు ప్రయోజనం కల్పించడానికేనని ఆరోపణలు విన్పిస్తున్నాయి. భీమిలి పబ్లిక్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చక్రవర్తి వద్ద విషయం ప్రస్తావించగా గతంలో అధికారులు చేసిన ప్రతిపాదనల మేరకు ఈ పనులు చేస్తున్నామన్నారు. ఇక మీదట ప్రజాప్రాధాన్యం గుర్తించి కొత్త నిర్మాణాలు చేపడతామన్నారు.


భీమిలి గొల్లలపాలెం వద్ద ప్రయివేటు లేఅవుట్ దృశ్యం

వినతుల స్వీకరణ

కొమ్మాది, న్యూస్‌టుడే: ప్రజావాణిలో సోమవారం 4, 5 వార్డుల పరిధిలోని పలువురు అర్జీదారులు జెడ్సీ పీఎం.సత్యవేణికి వినతిపత్రాలు ఇచ్చారు. చంద్రంపాలెంలో ఉన్న భరత్‌నగర్‌లో కాలువలు, వంతెనలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని మురుగు రహదారులపైకి వస్తోందని, చెత్తకుండీలు లేవని, పిచ్చిమొక్కలు మొలిచి అడవిని తలపిస్తోందని పౌరసంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.జగదీశ్వరరావు, అధ్యక్షులు వై.ఈశ్వరరావు, నిర్వహణ కార్యదర్శి వై.రాంప్రసాద్, ఎం.జగదీశ్వరరావులు వినతి పత్రం ఇచ్చారు. సేవానగర్‌కాలనీ, ప్రశాంతినగర్, సాయిరాంకాలనీ వాసులు ఆయా ప్రాంతాల సమస్యలపై వినతులిచ్చారు.

బడ్డీల తొలగింపు

కొమ్మాది: కొన్నేళ్లుగా సాయిరాంకాలనీకి వెళ్లే దారిలో శ్రీనివాస్‌నగర్ పార్కు సమీపాన బడ్డీలు పెట్టుకుని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని జీవిస్తున్నామని ప్రస్తుతం వాటిని తొలగించడం సరికాదని బాధితులు సోమవారం అధికారుల వద్ద మొరపెట్టుకున్నారు. ఈ బడ్డీలపై కమిషనర్ హరినారాయణన్‌కు ఫిర్యాదు అందడంతో ఆయన ఆదేశాల మేరకు చర్యలు చేపట్టామని ఏసీపీ మధుసూదన్‌రావు బాధితులకు తెలియజేశారు. బాధితులంతా జెడ్సీని కలిసి కొంత సమయం ఇవ్వాలని తామే స్వయంగా అక్కడ నుంచి తరలించుకుంటామని విన్నవించారు.

సైబరు దాడులను అరికట్టే నైపుణ్యం అవసరం

సంగివలస(తగరపువలస): సైబరు దాడులను సమర్థంగా ఎదుర్కొనే సాంకేతిక నైపుణ్యాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని ఏయూ ప్రిన్సిపల్ పీఎస్ అవధాని అన్నారు. సైబరు సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్ అనే అంశంపై సంగివలస అనిట్స్ కళాశాల ఐటీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన అయిదురోజుల కార్యశాలలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. అనిట్స్ ప్రిన్సిపల్ ఆచార్య టీవీ హన్మంతరావు, ఐటీ విభాగాధిపతి సురేశ్ చిట్టినేని, డైరెక్టరు ఆచార్య ఆర్.గోవర్ధనరావు, రీసోర్స్‌పర్సన్ మహేశ్‌రఖేజా, విద్యార్థులు పాల్గొన్నారు.

చందాదారులకు బహుముఖ ప్రయోజనాలు

తగరపువలస, న్యూస్‌టుడే: కార్మిక రాజ్య బీమా సంస్థ(ఈఎస్ఐ) చందాదారులకు బహుముఖ ప్రయోజనాలు అందిస్తున్నట్లు చిట్టివలస ఈఎస్ఐ శాఖా కార్యాలయం మేనేజరు రఘునాథ్ అన్నారు. ఈఎస్ఐ చందాదారులైన యజమానులు, కార్మికులకు జాతీయరహదారి బైపాస్ వద్దనున్న ఈఎస్ఐ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈఎస్ఐ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడు మృతి

కె.నగరపాలెం(గ్రామీణభీమిలి): కె.నగరపాలెం పంచాయతీ మంగమారిపేట కూడలి వద్ద వినాయకచవితి రోజు రాత్రి ద్విచక్రవాహనం బోల్తాపడి తీవ్రంగా గాయపడిన కర్రోతు మోహనకృష్ణ(50) చికిత్స పొందుతూ నగరంలోని ఓ ఆసుపత్రిలో సోమవారం మృతి చెందారు. ఎంవీపీకాలనీలో నివాసముంటున్న ఈయన నగరంలోని పూర్ణామార్కెట్‌లో కొబ్బరిబొండాలు అమ్ముతూ జీవిస్తున్నారు. పండగ రోజున భీమిలిలోని బంధువుల ఇంటికి వచ్చి తిరుగుపయనంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భీమిలి సీఐ బాలసూర్యారావు తెలిపారు.

హక్కుల సాధనకు అంతా తరలి రావాలి

పద్మనాభం, న్యూస్‌టుడే: ఉద్యోగ సంఘాల హక్కుల సాధనకు సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్ కార్యక్రమానికి అన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తరలి రావాలని మండలంలోని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం సాయంత్రం మిలియన్ మార్చ్ గోడపత్రికను ఉద్యోగ సంఘాల నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభీమిలి సాధనకు నడుంబిగించాలి


భీమునిపట్నం, న్యూస్‌టుడే: స్వచ్ఛభీమిలి సాధన కోసం అన్నివర్గాలు కలసికట్టుగా ముందుకు నడవాలని భీమిలి జెడ్సీ బి.సన్యాసినాయుడు కోరారు. భీమిలి పండిట్‌నెహ్రూ మున్సిపల్ హైస్కూల్లో సోమవారం తడి, పొడి చెత్త సేకరణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా భీమిలిని స్వచ్ఛతగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతీరోజు తమ ఇళ్ల ముంగిటకు వచ్చే మున్సిపల్ పారిశుధ్య వాహనాలకు తడి,పొడి చెత్తలను వేరు చేసి అందిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానోపాధ్యాయులు డి.ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ డివిజన్ కమిటీ ఎన్నిక

తగరపువలస: అఖిల భారత విద్యార్థి సంఘం(ఏబీవీపీ) భీమిలి డివిజన్ కమిటీ ఎన్నిక తగరపువలసలోని బాసర కళాశాలలో సోమవారం జరిగింది. ఏబీవీపీ రాష్ట్ర వర్కింగు కమిటీ సభ్యులు టీఎన్‌రాజు, కార్యవర్గసభ్యుడు కొయ్య రామకృష్ణ, భాగ్ కన్వీనరు ఎల్.అచ్చిబాబు పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. కార్యదర్శిగా బి.కనకరాజు(భీమిలి ప్రభుత్వ కళాశాల), సంయుక్త కార్యదర్శులుగా వినయ్(తగరపువలస శ్రీబాసర కళాశాల), శ్రీను(శ్రీకృష్ణాకళాశాల), మహిళా కన్వీనరుగా ఎం.వెంకటలక్ష్మి, సహాయ కన్వీనర్లుగా శ్రావణి, అపర్ణ, తదితరులను ఎన్నుకున్నారు.

వాడవాడలా చవితి సంబరాలు

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస తొమ్మిదోవార్డు రాజవీధి, చిట్టివలస ఏడోవార్డు సంతపేటలో గణేశ్‌యూత్, చిల్లపేట, జీరుపేటల్లో గణపతియూత్ ఆధ్వర్యంలో వినాయకచవితి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆయా మండపాల వద్ద భక్తులు పూజలు చేస్తున్నారు.


జీరుపేట-చిల్లపేట గణపతియూత్ ఆధ్వర్యంలో..

అన్నసంతర్పణ

పద్మనాభం: కోరాడ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ సర్పంచి కోరాడ లక్ష్మణరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు ఆరు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు.


తగరపువలస ఏడోవార్డు సంతపేటలో..

ప్రభుత్వ భూముల పరిశీలన

మధురవాడ, పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడ సర్వే సంఖ్య 358, 359, 360లలో ఉన్న గెడ్డ స్థలం ఆక్రమించారంటూ అందిన ఫిర్యాదు మేరకు సిట్, రెవిన్యూ, వుడా, జీవీఎంసీ జోన్1 టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. నార్త్‌జోన్ ఏసీపీ నాగేశ్వరరావు మాట్లాడుతూ పీఎంపాలెం క్రికెట్ స్టేడియం ఎదురుగా ఉన్న ఈ సర్వే సంఖ్యలలోని ప్రభుత్వ గెడ్డను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్లు సిట్‌కు ఫిర్యాదు వచ్చిందన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు తెలిపారు. సీఐ రామారావు, జోన్1 టౌన్ ప్లానింగ్ ఏసీపీ మధుసూదన రావు, వుడా సర్వేయర్ రమణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.


మధురవాడలో వివరాలు సేకరిస్తున్న సిట్ అధికారులు

CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING,FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

REAL ESTATE

FLAT FOR SALE

VZM లో 2& 3 BHK Flats For Sale at Vuda Colony, Near Bangaramma Temple, Work in Progress 100% Vastu, Loan Facilities, Cont: 9959469405.

PMపాలెం హైవేకి అనుకొని మారుతి PDN ప్యారడేజ్‌లో 3 B/R (E/F) Flat అమ్మకమునకు కలదు. & VZM జిల్లాలో AGL ల్యాండ్స్ కలవారు సంప్రదించ : 9494011116.

JOBS

SBI Life Requires Business Advisors from Housewives/ Retd. Emp./ Pvt. Emp. for Getting Unlimited Income for Longer period. (Part-time/ Fulltime.) Contact: 93484 57821.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

కార్లు అమ్మకం: (1) మారుతి వేగనార్ (2) ఫోర్డ్- ఫుహాన్ (3) మారుతి ఆల్టో 800 (4) ఫోర్డ్‌ఫిగో (5) ఐండికావిస్టా (6) టొయోటా ఇతియోస్ అమ్మకం. సంప్రదించ ✆ 92466 11933, 84669 91133.

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే - మెషినరీ అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎంటర్‌ప్రైజెస్ ✆ 97059 29922.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషినరీ అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎంటర్‌ప్రైజెస్ ✆ 82978 57211.

WANTED

కొత్తగా ప్రవేశపెట్టిన వాటర్ ప్యూరిఫైర్ ఎలక్ట్రిక్ లేడీ- ఎయిర్ ప్యూరిఫైర్ సేల్ చేయుటకు అర్హత- కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఏజెంట్స్ కావలెను. ✆ 9866088374, 9505378005.

FOR SALE

మంచి రన్నింగ్‌లో ఉన్న కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్ 2 లక్షలకు అమ్మబడును (కంప్యూటర్, ఫైర్స్, టేబుల్స్ మొ॥ వాటితో) నెలకు మినిమం 30 వేలు రూ॥లు గ్యారంటీ ఆదాయం. ✆ 8247527348.

EDUCATION

3 నెలల్లో 10th, Inter, Degree, PG, Diploma, B.Tech, B.Pharmacy, Ph.D, B.Ed, MBA, MCA, Hotel Management C-Cube, Vizag. ✆ 9573911146.

WANT to become owner of a School? Sanskriti Global Preschool is offering Franchisee. Investment 3 to 6 Lacs★, Good Returns. Contact: 99893 36129/ 84660 49123.

SPOKEN ENGLISH

Spoken English, IELTS & PTE Batches Commence on Aug 28, 2017 Morning & Evening Batches. Contact Mrs. Sheila Jackson, Ph: 9848498510, Olivet English Institute, VSP

HOME TUTIONS

GNR Home Tuitions / Institute IIT / BITSAT / NEET, LKG - XII, New batches start cmng 1st & 2nd Year & NEET Longterm, A/C Classes 9989399329, 9441716866.

JOB TRAINING

ఉచిత కంప్యూటర్ శిక్షణ నిరుద్యోగ యువతీ యువకులకు Animation (Modeller) & డాటాఎంట్రీలో శిక్షణిచ్చి ఉపాధి కల్పించబడును. ✆ 77028 77622, 97046 63975.

నిరుద్యోగ యువతియువకులకు హార్డ్‌వేర్ చే ఉచిత శిక్షణ మరియు ఉపాధి, హాస్టల్ సదుపాయం కూడా కలదు. ✆ 9642434570, 9573344477.

HEALTH CARE

సెక్స్ సమస్యా? సెక్స్‌పవర్ పెంచుకొనుటకు, సెక్స్ మానసిక - జీవిత సమస్యలకు అద్భుత పరిష్కారం. త్రాగే వ్యక్తికి తెలియకుండా మందు (ఆల్కహాల్, డ్రగ్స్) మాన్పించబడును. Mind Power. జగదాంబ జం॥, లీలామహల్ ప్రక్కన. ✆ 8885555513.

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్రదించ 96030 55647,79953 92747.

RHEUMATALOGY

రుమటాలజిస్ట్ కీళ్ళ వాతమా? అలోపతి చికిత్స

డా॥ బాలాజీ చౌదరి

MBBS, PGDFM, M.Int Med C.O. (Rheumatology)

Ex. HOD Narayana Medical College, Nellore

* Rheumatoid Arthritis * Ankylosing Spondylitis * Psoriatic Arthritis * Lupus * Juveline Arthritis * Gout. * Rheumatic Diseases

విజిట్: విశాఖ సుమేధా హెల్త్‌కేర్ సెంటర్ శ్రీ సాయి హాస్పిటల్ KGH OP గేట్ ఎదురుగా సోమవారం నుండి శుక్రవారం వరకు

99486 45008

PILES

మూలవ్యాధి భగందరము ఫిషర్ (స్పెషలిస్ట్) రోగము ఎంత పాతదైనా గ్యారంటీ నివారణ Dr. ప్రేమ్‌కుమార్, B.Sc, BAMS, Dr. డిప్ల. Dip. సింగ్‌హోటల్ జం॥ వైజాగ్, సుజాతాస్, BC రోడ్. ✆ 98660 70593, 88853 69726.

WEIGHT LOSS CENTERS

వెయిట్‌లాస్‌లో భాస్కరశర్మగారికి సాధ్యమవుతున్న రిజల్ట్స్. 3 నెలల్లో 30 Kgs తగ్గిన వారు కూడా ఉన్నారు. నీరసం లేకుండా పిట్‌నెస్ & మెడల్ షేప్. 3 వేస్ ఆఫర్ 50% డిస్కౌంట్. Ph: 9666684295.

HOME NEEDS

PEST CONTROL

Pest Masters India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

Hari Pestcontrol: White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale Heavy Duty Corrugation Box Making Machinery Complet Line @ Autonagar, Gajuwaka. Cell: 91339 44583.

PEOPLE CARE

OLD AGE HOME

మదర్ & ఫాదర్ ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆశ్రమసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. ✆ 7794948777.

వృద్ధాప్యం పక్షవాతం సైకో మంచాన ఉన్నవారికి 24గం॥ ఆయా మెడికల్ నర్సింగ్ ఫిజియో మీఇంటివద్ద/ మీ ఆస్పోయింట్‌కాలని భవాని ఓల్డేజ్ హోమ్‌లో ✆ 8885258684

మన గాజువాకలో గల సిటీఓల్డేజ్ హోంలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు మంచి వాతావరణంలో చిరకరమైన భో॥ 24 గం॥, డా॥ నర్సింగ్, ఆయా సేవలు మా హోంనందు అందించబడును. 7,000 నుండి మొదలు. ✆ 9100817761/ 62

శ్రీనివాస ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9603323355/ 9951803355.

REAL ESTATE

FLAT FOR SALE

Mini Gated Community @ Madhurawada 1400 SFt 5th floor W/F 3BHK semi furnished ready to occupy (www.srisanthi.com) Contact: 8886444000.

1350 Sft 3 BH E/W facing 1650 Sft 3 BHK South facing. Ready to occupy Flats at Yendada. Ph: 7893126804.

New 2 BHK, 3 BHK Dlx Flats for Sale at Kurmannapalem, Gajuwaka. with all amenities Bank Loan Upto 90%, Interest Subsidy also available (PMAY Scheme). Ph: 7075566399.

New Car + New Flat = 25Laks in Home Loan Mela @Kanithi Road, Gajuwaka, 100% Bank Loan. Contact: 9703400018.

3 BHK F-1 Century Apt. Near Novotel for Sale Phone No.: 9848673163, 9440156559.

HOUSE FOR SALE

అనకాపల్లి ఆనందిని హోమ్స్‌లో ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ నందు విల్లాస్ ఫర్ సేల్. 26 లక్షలు నుండి Cont: 9502839924, 9848039898.

పెందుర్తి జం॥ LIC కోలనీలో 133 చ॥గ॥ W/F క్రొత్త డూప్లెక్స్ 3 BHK 2200 Sft. తో అమ్మకం. రెడి టు ఆక్యుపై లోన్ సౌకర్యం. 8328653331.

LAND FOR SALE

Musiram Village Kothavalasa, VZM District. Total 712 Sq.Yds. ✆ 9966558143.

PLOT FOR SALE

VUDA PLOTS FOR SALE
Near PENDURTHI Jn.,
And Gated Community
Near Educational Universities
Bank Loan, 15 years Instalments
VENU GOPAL, Director (Marketing)
Terracon Projects
7995106813

VUDA PLOTS FOR SALE
Bank Loan
15 Years Instalments
Near SIMHACHALAM
AND Main Road
ATCHUTAPURAM
7995881655

Commercial Space available with VUDA LP No. 81/2007 attached to well Developed Gated Residential Layout Facing 6 Lines NH-5 on Pendurthi to Sabbavaram Road. 7331167845.

110Sq/Yards Land for Sale in Gajuwaka Sramika Nagar @ 25,000/- per Sq.Yard. Call: 8978005216 (Vamsi)

Plots in well Developed Gated Community Layouts with all amenities near Pendurthi & Sabbavaram. ✆ 79934 79759.

వెంటనే గృహ నిర్మాణానికి అనువైన ఉడా Plots NH-43 ఫేసింగ్ 5th బెటాలియన్ దగ్గర (చింతవలస విజయనగరం) చ॥గ॥ 13000/- 14,000/- స్పాట్ రిజి. ✆ 99480 62748.

VUDA Plots @ ఆనందపురం, తగరపువలస "Y" జం॥, హైవే దగ్గరలో & అచ్యుతాపురం, దువ్వాడ 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9394293035, 8520959916.

తగరపువలస NH-43 హైవేరోడ్డు లెండి కాలేజ్ దగ్గరలో LP No: 18/2016 ఉడా అప్రూవల్ లేఅవుట్ ప్లాట్లు అమ్మకం. చ॥గ॥ 8,500/- ✆ 8328487860, 7386035164.

ఆనందపురం, తగరపువలస, పోలిపల్లి వంటి మంచి రెసిడెన్షియల్ ఏరియాలలో ఉడా అప్రూవ్డ్‌తో ప్లాట్లు & Indv. హౌస్‌లు, విల్లాలు. 70% బ్యాంకు లోన్‌తో కలవు. ✆ 7993480748.

VUDA Plots @ ఆనందపురం Nr. to హైవే దువ్వాడ Near రైల్వేస్టేషన్, బ్యాంక్ లోన్స్ కలవు. ఇండివిడ్యువల్ హౌసెస్ / విల్లా ప్లాట్స్. 7997210999, 7013748872.

కొత్తవలస రైల్వేస్టేషన్‌కి అత్యంత సమీపంలో ఇల్లు కట్టుటకు వీలుగా ఉడా ప్లాట్లు 5,20,000/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. బ్యాంక్ లోన్ సదుపాయం. సంప్ర: ✆ 83091 98502.

ఆనందపురం నేషనల్‌హైవేకి అత్యంత సమీపంలో VUDA ఇళ్ల స్థలాలు అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం. సంప్ర: ✆ 99081 93607.

విశాఖపరిధిలో విలేజ్‌ని అనుకొని కన్వర్షన్ ప్లాట్స్ చ॥గ॥ 1100/- కే రిజి.తో ఊరిని అనుకొని చ॥గ॥ 1900/- కే DTCP ప్లాట్ చ॥గ॥ 1499/-కే. 9618885533.

సిరివెంకటేశ్వరవారి VUDA ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, భోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజి॥ ✆ 9246667272, 9246267272.

LEASE

Lease 16200 SFt for Warehouses Packaging Unit/ C & F Logistics Companies Processing Centers Autonagar, Gajuwaka. Cell: 91339 44583.

REPAIRS

TV REPAIR

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిడ్జ్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సం॥ల సంస్థ) 5 Yrs వారంటీ. చార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్

మీ కలర్ TV రిపేరా? అదే రోజు అన్ని కంపెనీల TV, LCD, LED, మైక్రోఓవెన్స్, వాషింగ్‌మిషన్స్, AC, ఫ్రిడ్జ్ రిపేరు. 1 Yr సర్వీసు వారంటీ. DK ఎలక్ట్రానిక్స్ ✆ 9640625140.

TO-LET

2 BHK Fully Furnished 2 A/C 2 Heaters, Cots & Beds Nr. Visakha Eye Hospital & 3 BHK F-1 Century Apt. Novotel. 9440156559.

JOBS

Marketing Exe. (M/F) 8000/- to 15,000/- Telecallers (F) 5000/- to 10,000/- SEO's & DTP (F) 6000 to 10,000. E-mail: support@sisyp.com Cont: 9502248070, 9848552006.

Req Customer Support Executives/ Front Office Executive (female) For A Software Company. Attend Interview On 28, 29, 30. Call: 0891-6444423. Freshers Can Also Apply.

Wanted Front Office (Reception) Min. 1 Yr Exp. with computer knowledge Hotel Sri Maharaja Inn. Dwarakanagar. ✆ 0891-2555289.

Wanted Airtel Sales Promoters. Qualification : Inter and above 4G handset must. Sal : 12,000 + Incentive. ✆ 9866000070.

Wanted Primary Maths Teacher-01, Reception-2 (With Computer knowledge) Gajuwaka Branch. 7386386668, 8520086354.

Medical Transcription Medlines provides Training cum immediate Job Placement for a reputed MTSO. ✆ 8106224343, 0891-6646606.

Wanted Boys to work in MNC Company's Cafetaria... Timings will be 12:00 PM to 11:30 PM. Salary. 9000/- ✆ 9885604195.

Need Computer Hardware Engineer in GPS IT Solutions Pvt. Ltd. Interested 2 Yrs. Exp. Sal: 7000/- to 12000/-. ✆ 7416662525, 8985184511.

Office Assistant & Telecaller for our Food & Construction Office at Waltair. Sal: 6500 + 500 + Inc. Ph: 9052525255.

MBA Marketing Executives Siri Interior Design own Vehicle must in Dwarakanagar. Ph: 7675898978 / 8142343362.

Physics, English Teachers for VIII-X Little Garden E.M. School Townkotha Road, ✆ 9848697336, 9676363657.

Wanted CCTV Technicians & Electricians Fresher or Experienced Salary Negotiable 6K to 10K ✆ 8885405079.

రెడిమేడ్ షాపులో అనుభవం గల స్టాఫ్ కావలెను. జెంట్స్ 7000/-+ 4+2 వీక్లీఆఫ్+ సేల్స్ ఇన్సెంటివ్స్= 10,000/- లేడీస్ 6,000/-+ 4+2 వీక్లీఆఫ్+ సేల్స్ఇన్సెంటివ్స్= 9,000/- హెల్పర్స్ 5,000/- జిలక్ గార్మెంట్స్ ద్వారకానగర్, వైజాగ్. ✆ 7659961994.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌ఛార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

BS now in Team Building M/F Spot Recruitment as managers and PA to BS. Types bhaskara sharma in youtube. Contact. Cell: 9666684295.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, టెలికాలర్స్, కలెక్షన్, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్, అకౌంటెంట్ కావలెను. ✆ 9505855554, 8142055554.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన Postal, LIC, గవర్నమెంట్ రిటైర్డ్ పర్సన్స్, డిగ్రీ చేసిన గృహిణులు కావలెను. ఆకర్షణీయమైన జీతం / కమీషన్ ఇవ్వబడును. 8096189189, 9704953177.

నిరుద్యోగ సమస్యా? Grow ట్రైనింగ్ ప్రోగ్రాంతో మీ ఉద్యోగ భవిష్యత్తు శుభారంభం. రండి కోర్సులో చేరండి. జాబ్ ఆఫర్‌తో వెళ్ళండి. వయస్సు 18 నుండి 30 గోపాలపట్నం. ✆ 9505020121.

విశాఖలో ప్రముఖ కంపెనీ కొరకు ఫ్రంట్ ఆఫీస్, ఆఫీస్ బాయ్స్, డెలివరి బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్, టెలికాలర్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ కావలెను. 7660043273.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

ముసురు చుట్టేస్తే...



కరిమబ్బు తోడుగా... కమ్మేసిన చినుకు సాక్షిగా..

విశాఖలో రోజంతా వర్షమే. ఆదివారం ప్రారంభమైన చినుకు సందడి సోమవారం సాయంత్రం వరకూ సాగింది. పాఠశాలలకు, కార్యాలయాలకు వెళ్లినవారంతా కాస్త ఇబ్బందులు పడ్డారు. కాలిబాటలపై, తోపుడుబండ్ల వ్యాపారాలు రోజంతా మూతపడ్డాయి. బీచ్ రోడ్డు ప్రాంతంలో సముద్రం మీదుగా కమ్మేసిన మేఘాలతో ఆకాశం నల్లరంగు పులుముకుంది. కొండల శిఖలను తాకుతూ మేఘాలు సందడి చేశాయి.



మబ్బుల అందాల నడుమ సింహాచలేశుని ఆలయం

సింహగిరుల్లో పొగమంచు పరదా

భక్తులపై చల్లని చూపు ప్రసరించే శ్వేతవరాహ రూపుని... సన్నిధిలో పొగమంచు పరదాలు ఆధ్యాత్మిక ఆహ్లాదాన్ని నింపాయి. చుట్టూ పరచుకున్న పచ్చదనంపై దట్టంగా కమ్ముకున్న మేఘాలు సింహగిరి ప్రకృతి రమణీయతను ద్విగుణీకృతం చేశాయి. సోమవారం వేకువ జాము నుంచి సింహగిరి పరిసరాల్లో కురిసిన వర్షానికి అప్పన్న స్వామి ఆలయం, సింహగిరి కనుమల్లో పొగమంచు కమ్ముకోవడంతో సింహగిరి సొగసును తిలకించేందుకు భక్తులు ఆసక్తి కనబరిచారు.

–న్యూస్‌టుడే, అడివివరం, సింహాచలం

ఇవీ ఇక్కట్లు...



కేజీహెచ్ ఆవరణ మొత్తం బురదమయంగా తయారైంది. ఆసుపత్రిలో ఇటీవల భూగర్భ డ్రెయినేజీ పనులు చేపట్టారు. ఆ గోతులను పూర్తిస్థాయిలో పూడ్చలేదు. వాటిలోకి వర్షపునీరు చేరిపోయి అస్తవ్యస్తంగా తయారైంది. రోగులను తరలించేందుకు చక్రాల బండి తేవాలన్నా ఇబ్బంది పడాల్సి వచ్చింది. కొంతమంది రోగుల్ని మెసుకువెళ్లారు. కొంతమంతి బురదలోనే ఆయా వైద్యులు చెంతకు చేరారు. అధికారులు సత్వరమే గోతులు పూడ్చాలని రోగులు, వారి బంధువులు వేడుకుంటున్నారు.

– చిత్రాలు : నాయుడు, ఈనాడు



కేజీహెచ్ ఆసుపత్రిలో ఏర్పడిన గుంతలతో అవస్థలు పడుతూ...



భారీ వర్షానికి భక్తులు లేక ఖాళీగా ఉన్న క్యూలైన్లు

సింహగిరిపై ఎడతెరిపి లేని వర్షం

జారిపడిన కొండరాళ్లు

సింహాచలం, అడివివరం, న్యూస్‌టుడే: సింహగిరిపై సోమవారం కురిసిన భారీ వర్షానికి దూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో భక్తుల సంఖ్య బాగా తగ్గిపోయింది. ఎప్పుడూ రద్దీతో కనిపించే ఉత్తరగోపురం క్యూలైన్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. సింహగిరిపై స్వామి దర్శనం అనంతరం భక్తులు నృసింహ మండపంలో తల దాచుకున్నారు. కుండపోత వర్షంతో పాటు ఘాట్‌రోడ్డు, రాజగోపురం ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు ఆవరించడంతో వాహన చోదకులు లైట్లు వేసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాల కారణంగా సింహగిరి ఘాట్‌రోడ్డులో సోమవారం కొండవాలు నుంచి మట్టి, రాళ్లు జారిపడ్డాయి. ఇటీవల సింహగిరికి రెండో ఘాట్‌రోడ్డు నిర్మించిన నేపథ్యంలో పాత ఘాట్‌రోడ్డు, కొత్త రోడ్డు కలిసే చోట కొండ ప్రాంతంలో తవ్వకాలు చేపట్టి కూడలిని విస్తరించడంతో వదులుగా మారిన మట్టి వర్షాలకు జారిపడింది. దేవస్థానం సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టి మట్టి, రాళ్లు తొలగించారు.

గాలుల ఉద్ధృతికి కొట్టుకుపోయిన బోటు

ఐఎన్‌ఎస్‌కళింగ(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: గాలుల ఉద్ధృతికి మంగమారిపేట తీరంలో లంగరేసిన ఓ ఫిషింగ్ బోటు నాలుగు కిలోమీటర్ల దూరంలోని ఐఎన్‌ఎస్ కళింగ తీరానికి సోమవారం ఉదయం కొట్టుకుపోయింది. కాకినాడ మత్స్యకారులకు చెందిన ఈ బోటు నెలరోజుల క్రితం రుషికొండ తీరంలో బోల్తాపడి నడిసంద్రంలో ఉండడంతో అప్పట్లో మంగమారిపేట మత్స్యకారులు తీసుకొచ్చి ఇక్కడ లంగరేశారు. దీనికి మరమ్మతులు చేసి కాకినాడకు తీసుకెళ్లకపోవడంతో తీరంలోనే లంగరేసి ఉండిపోయింది. ఆది, సోమవారాల్లో వీచిన గాలుల ఉద్ధృతికి బోటు కొట్టుకుపోయి అలల తాకిడికి మరింత దెబ్బతింది.



కళింగ తీరానికి కొట్టుకొచ్చిన కాకినాడ మత్స్యకారులకు చెందిన ఫిషింగు బోటు

గోస్తనీ పరవళ్లు..



ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురవడంతో గోస్తనీనది పొంగి ప్రవహిస్తోంది. ఆదివారం అర్ధరాత్రి నుంచి నీటి మట్టం ఒక్కసారిగా పెరిగిపోవడంతో నది పరీవాహకంలోని పొట్నూరు, విలాస్‌ఖాన్‌పాలెం, పద్మనాభం, మద్ది, కృష్ణాపురం, పాండ్రంగి పంచాయతీల పరిధిలోని గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాండ్రంగిలో గోస్తనీనదిపై ఉన్న లోలెవల్ కాజ్‌వే నీట మునగడంతో గ్రామస్థుల రాకపోకలు నిలిచిపోయాయి.

– న్యూస్‌టుడే, పద్మనాభం

తెదేపా కార్యాలయంలో నంద్యాల విజయోత్సవాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించడంతో నగరంలోని తెదేపా కార్యాలయంలో విజయోత్సవాలను నిర్వహించారు. తెదేపా నగర కమిటీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ జహీర్‌అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేక్ కత్తిరించి, అందరికీ పంచారు. కార్యక్రమంలో తెదేపా మహిళా విభాగం అధ్యక్షురాలు అన్నంరెడ్డి వాణి, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు పుచ్చా విజయకుమార్, తెదేపా నగర అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.



తెదేపా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ జహీర్ అహ్మద్, వాణి, విజయకుమార్, పాండురంగారావు తదితరులు

నంద్యాల తీర్పు చంద్రబాబు పనితీరుకు నిదర్శనం

ఎం.వి.పి.కాలనీ: గత మూడేళ్లలో చంద్రబాబునాయుడు పనితీరుకు నంద్యాల ఓటర్ల తీర్పే నిదర్శనమని కాపు కార్పొరేషన్ ఛైర్మన్ చలమలశెట్టి రామానుజయ వెల్లడించారు. సోమవారం సాయంత్రం పర్యాటకశాఖ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధిని గమనించిన నంద్యాల ప్రజలు తెదేపా పక్షాన నిలిచారన్నారు.

వంగలి ఎంపీటీసీ సభ్యునికి రెండేళ్ల జైలు శిక్ష

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం వంగలి ఎంపీటీసీ సభ్యుడు యర్ర శ్రీనివాసరావుకు రెండేళ్ల జైలు, రూ. 2వేల జరిమానా విధిస్తూ అనకాపల్లి 10వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి పీవీ నాగేంద్రరావు తీర్పు చెప్పారు. యర్ర శ్రీనివాసరావు ఓ మహిళ వద్ద తీసుకున్న నగదు ఇవ్వకపోగా, ప్రశ్నించినందుకు ఆమెను కొట్టి దుర్భాషలాడారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సబ్బవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో గతంలో దిగువ కోర్టు నిందితుడికి రెండేళ్ల జైలు, రూ.2వేల జరిమానా విధించింది. దీనిపై అతను జిల్లా కోర్టును ఆశ్రయించాడు. ప్రస్తుతం ఆ తీర్పునే జిల్లా కోర్టు ఖరారు చేస్తూ తీర్పు ఇచ్చిందని సబ్బవరం ఎస్సై టి. మల్లేశ్వరరావు తెలిపారు.

స్వచ్ఛతలో ప్రథమ స్థానమే లక్ష్యం



కరపత్రాలు విడుదల చేస్తున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

అక్కయ్యపాలెం: ఘన వ్యర్థాల సమర్థ నిర్వహణలో స్వచ్ఛ అంబాసిడర్లు భాగస్వాములు కావాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం 12వ వార్డులో ఘన వ్యర్థాల నిర్వహణపై స్వచ్ఛ అంబాసిడర్లతో సమావేశమై ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టారు. ప్రజలు వారి ఇంటి వద్దనే తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని కోరారు. ఆయన అక్కయ్యపాలెంలోని ఇళ్లు, అపార్ట్‌మెంట్లకు వెళ్లి కరపత్రాలను అందజేశారు. స్వచ్ఛ భారత్ అంబాసిడర్ల సంఘం కన్వీనర్ ఆచార్య బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ నిర్దేశించిన విధులను నిర్వర్తించడం ద్వారా స్వచ్ఛ విశాఖను ప్రథమస్థానంలో నిలుపుతామన్నారు. స్వచ్ఛ భారత్ అంబాసిడర్లు షిరీన్ రెహమాన్, ఉదయ్ షిర్మనీ, ఆచార్య జి. ఎస్. ఎన్. రాజు, ఫోనిక్స్ ప్రతినిధి మురళీకృష్ణ, జీజాపల్స్‌రాజ్, ఆనంద్ సింగ్, ప్రథమ ఆసుపత్రి ఎం. డి. విశ్వేశ్వరరావు తదితరులు తడి పొడి చెత్త విభజన సేకరణను పరిశీలించారు.



అక్క బాటలో నడిచేద్దామా!



సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు



నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!






టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- బి. రామారావు, నిజామాబాద్

ఎవరు భిన్నం?

a

b

c




జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం

– భర్తృహరి

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క
2. Dream క
3. Elephant క
4. Eye క
5. Frog క
6. Stick క
7. Story క
8. Pen క

- కె.గోపాల పిళ్లై, సంతపేట



విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

జవాబులు: **ఒకే ఒకటి:** 1. కవి 2. కల 3. కరి 4. కన్ను 5. కప్ప 6. కర్ర 7. కథ 8. కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! **ఎవరుభిన్నం :** a


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?



ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

- షేక్ బికారి, హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్

01:15 టాప్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 సినిమా చూపిస్త మావ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 హంగామా

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 నా షో నా ఇష్టం రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)

★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)

★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)

★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీకృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగ్గై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– బర్‌మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా చెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

Zee తెలుగు: **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

మా: **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **బిల్లా,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

HBO: ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, మధ్యాహ్నం: 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, సాయంత్రం: 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

రాజమహేంద్రవరంలో సెప్టెంబర్ 03న రజక వధూవరుల వివాహ పరిచయ వేదిక

రజక కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ రాజమహేంద్రవరంలో సెప్టెంబర్ 03న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : రివర్‌బే టార్పెడో డెక్ ఫంక్షన్ హాల్, గౌతమ్ ఘాట్ దగ్గర, రాజమహేంద్రవరం.

ప్రత్యేకతలివీ..... వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, డోర్ నెం. 6-5-5, ఇన్నీస్‌పేట, శ్యామల టాకీస్ ఎదురుగా, రాజమహేంద్రవరం. ఫోన్స్ : 8008551135, కాకినాడ : 8008550135, భీమవరం : 8008550136, తాడేపల్లిగూడెం : 8008551136, ఏలూరు : 995002796, విశాఖపట్నం : 8008550215, విజయవాడ : 8008003509.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్‌ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజిలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.

www.eenadupellipandiri.net

విజయనగరంలో సెప్టెంబర్ 10న వెలమ వధూవరుల వివాహ పరిచయ వేదిక

వెలమ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ విజయనగరంలో సెప్టెంబర్ 10న పరిచయ వేదిక నిర్వహిస్తుంది.

వేదిక : హోటల్ మయూర, ట్యాంక్‌బండ్ రోడ్, ఆర్.టి.సి. కాంప్లెక్స్ దగ్గర, విజయనగరం.

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నెంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 1900/-.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 31-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఆర్.కె. ప్లాజా, 1వ అంతస్తు, మయూరి జంక్షన్, విజయనగరం. ఫోన్స్ : 7993194026, 8008550133, విశాఖపట్నం : 8008550215, రాజమహేంద్రవరం : 8008551135, కాకినాడ : 8008550135, శ్రీకాకుళం : 8008550133.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్ ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.

www.eenadupellipandiri.net

తెరపై ఈనాడు

అర్జున్‌రెడ్డి : కిన్నెర, మెలోడి, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 (6.40, 10.10), ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3 (11.00, 2.30), వెంకటేశ్వర

వివేకం : సంగం, కామేశ్వరి, విమాక్స్-3, లీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3 (6.30, 9.45)

ఆనందో బ్రహ్మ: శారద, విమాక్స్-2, శ్రీకన్య, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2

వివిపి-2: శ్రీవెంకటేశ్వర, గోకుల్, పరమేశ్వరి పిక్చర్ పేలస్

ANNABELLE: CREATION: రమాదేవి (3.00)

A GENTLEMAN - SUNDAR SUSHEEL RISKY: రమాదేవి (11.00, 6.30, 10.00)

నేనే రాజు నేనే మంత్రి: జోతి, శ్రీరామ, ఊర్వశి

జయ జానకి నాయక: శరత్, విమాక్స్-1, శ్రీలక్ష్మీనరసింహస్క్రీన్-1

ఫిదా : జగదాంబ

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 95; డ్రెస్డ్: 160; స్కిన్‌లెస్: 170.

వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 81; లైవ్: 96; డ్రెస్డ్: 134; స్కిన్‌లెస్: 156.

(కిలోకి – రూపాయలలో)

నగరంలో ఈనాడు

✦ **ఉదయం 6.30 గంటలకు** ఎంవీపీ కాలనీలోని హరేకృష్ణ మూమెంట్ భవన్‌లో రాధాష్టమి వేడుకలు. ✦ **8 గంటలకు** డిపార్టుమెంట్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ వద్ద గతంలో ద్వితీయ సంవత్సర విద్యార్థిపై జరిగిన దాడికి నిరసనగా ఆందోళన . ✦ **9 గంటలకు** సాగర్‌నగర్ ఇస్కాన్‌లో శ్రీ రాధాష్టమి వేడుకలు. ✦ జిల్లా కోర్టు వద్ద భారతీయ తెలుగు సమితి ఆధ్వర్యంలో తెలుగు పెద్దబాలశిక్ష. లక్షపత్రుల దీక్ష కార్యక్రమం ✦ **10 గంటలకు** బీచ్‌రోడ్డు సబ్‌మెరైన్ ఎదురుగా ఉన్న తెలుగు తల్లి విగ్రహం నుంచి శ్రీ శారదా నికేతన్ ఆధ్వర్యంలో తెలుగు శోభాయాత్ర ✦ బీవీకే కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం ✦ మద్దిలపాలెం తెలుగుతల్లి విగ్రహం వద్ద పరవస్తు పద్యపీఠం ఆధ్వర్యంలో తెలుగు తల్లి వేడుకలు ✦ **10.15 గంటలకు** ద్వారకానగర్ బాపూభవన్‌లో పాఠశాలల్లో 'తెలుగుమాధ్యమం తొలగింపు అంగీకారమా' అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు ✦ **10.30 గంటలకు** వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ఎదురుగా రిప్లె కంపెనీ వద్ద సీఐటీయూ ధర్నా ✦ జీవీఎంసీ ఆర్‌పీపేట ఉన్నత పాఠశాలలో అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాత పుస్తకాల పంపిణీ ✦ **11 గంటలకు** జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏపీఎస్‌ఆర్టీసీ హైర్‌బస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా ✦ **11.30 గంటలకు** డీఆర్‌ఎం కార్యాలయం వద్ద రైల్వే గుత్తేదారుల జీఎస్‌టీకి వ్యతిరేకంగా ర్యాలీ ✦ **సాయంత్రం 5 గంటలకు** ప్రేమసమాజంలో సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ✦ **5.30 గంటలకు** హిందూ రీడింగ్‌రూంలో సమైక్యభారతి ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం ✦ **6.30 గంటలకు** వైఎంసీఏ వద్ద నుంచి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కార్నివాల్

పేద విద్యార్థుల సేవకోసం ఫ్యాషన్‌షో

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నట్లు ఆషిఖి-1 హీరో రాహుల్ రాయ్ తెలిపారు. పార్కు హోటల్లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో



టికెట్లు ఆవిష్కరిస్తున్న నటుడు రాహుల్‌రాయ్

ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 8న పార్కుహోటల్ వేదికగా ఫ్యాషన్ షో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కాసా సంస్థ ద్వారా నిర్వహించే ఈ కార్యక్రమానికి పలువురు మోడల్స్, డిజైనర్స్, ప్రముఖులు హాజరవుతున్నట్లు చెప్పారు. వివిధ రకాల దుస్తులు ధరించి క్యాట్ వాక్ చేస్తారన్నారు. సోమవారం నుంచి ప్రదర్శనకు సంబంధించిన టికెట్లు విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చే ఆదాయంతో పేద విద్యార్థులకు విద్య, వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మోడల్ సాధనా సింగ్, సంస్థ ప్రతినిధి కవిత జైన్, రఘునాథ్, అనిరుధ్ పాల్గొన్నారు.

తిరుమలదర్శిని

వసతి: రూ.500: అక్టోబరు 10 నుంచి డిసెంబరు 25 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), రూ.100: అక్టోబరు 10 నుంచి డిసెంబరు 25 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), రూ.50: ఖాళీలు లేవు, శ్రీనివాసం (రూ.200): అక్టోబరు 10 నుంచి డిసెంబరు 25 వరకు(అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), దర్శనం: రూ.50: ఖాళీలు లేవు, రూ.300 (శీఘ్రదర్శనం): సెప్టెంబరు 6 నుంచి నవంబరు 30 వరకు (సెప్టెంబరు 19, 23, 27, 29, 30, అక్టోబరు 1, 6, 7,8, 13, 14న తప్ప) ఖాళీ లున్నాయి.

నోట్: దర్శన, వసతి వివరాలు : . ఆగస్టు 31 నుంచి డిసెంబరు 27 వరకు గల సమాచారం మాత్రమే


కల్యాణ మండపం: తితిదే కల్యాణ మండపం సెప్టెంబరు 10 వరకు ఖాళీ లున్నాయి.

ప్రతీ మంగళవారం సెలవు

ఫోన్ నంబర్: తి.తి.దే. కల్యాణ మండపం: 2550265

వెబ్‌సైట్: ttdsevaonline.com

డీఎస్ఎన్ఎల్‌యూ పరిపాలనా విభాగం భవనం



న్యూస్‌టుడే - సబ్బవరం

విద్యార్థీ.. ఎందుకి'లా'..!

జాతీయ స్థాయి గుర్తింపు కలిగిన దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయంలో చదువుతున్నారు.. భిన్న నేపథ్యం కలిగిన విద్యార్థులు వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చారు. అందరి లక్ష్యం ఒక్కటే.. బాగా చదవాలి.. అత్యుత్తమ స్థాయిలో నిలవాలి.. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలి.

ఎంతో మంది నేతలు, స్థానికుల కృషి ఫలితంగా సబ్బవరంలో లా వర్సిటీ ఆవిర్భవించింది. అలాంటి విద్యాలయంలో ఇటీవల విద్యార్థుల ఘర్షణ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ కారణంగా వర్సిటీ కీర్తిప్రతిష్టలకు భంగం కలుగుతోంది. నల్లని కోటు మీద తెల్ల మరకల్లాంటి సంఘటనలు కొనసాగకూడదని, విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలిగి వర్సిటీకి కళంకం రాకుండా చూడాలని, స్థానికులతో సామరస్యంగా మెలగుతూ లక్ష్య సాధనకు కృషి చేయాలని పలువురు న్యాయ నిపుణులు సూచిస్తున్నారు.

ప్రాంతాలు వేరైనా.. అందరూ ఒక్కటే..

ఘర్షణ వైఖరితో చదువుకు నష్టమే

కలసిమెలసి సాగాలంటున్న న్యాయ నిపుణులు

ఇటీవల జరిగిన సంఘటనలు ఇవీ..

★ గత నెల 21న లా విశ్వవిద్యాలయంలో క్యాంటీన్ నిర్వహణ సరిగా లేదని, ఈగలు ముసురుతున్నాయని కొంత మంది విద్యార్థులు వీరంగం చేశారు. సామగ్రిని చెల్లాచెదురు చేశారు. భోజనాన్ని విసిరికొట్టారు. చివరికి వీసీ జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాల్సి వచ్చింది.

★ ఈనెల 2న ఇద్దరు విద్యార్థులు స్థానికులతో ఘర్షణ పడ్డారు. ఇది కొట్లాటకు దారి తీసింది. ఈ విషయం డీఎస్పీ స్థాయికి వెళ్లింది. చివరకు విద్యార్థులపై చర్య తీసుకునే స్థాయికి వచ్చింది. గోటితో పోయే విషయాన్ని గొడ్డలి వరకు తెచ్చుకుని వీధిన పడుతూ విద్యార్థులు విద్యా సంస్థకు కళంకం తెస్తున్నారని స్థానికులు అంటున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చిన విద్యార్థులు లక్ష్యాన్ని గుర్తుంచుకుని ముందుకు సాగాలే తప్ప విభేదాల జోలికి పోరాదని సూచిస్తున్నారు.

ఇ'లా' సాగాలి..

విశ్వవిద్యాలయానికి వచ్చిన విద్యార్థులు యుక్త వయస్సులో ఉన్నారు. ప్రతి విషయంలోనూ వారికి కుతూహలం ఉంటుంది. అది మంచో, చెడో తెలియదు. దాని అంతు చూడాలనే తపన ఎక్కువగా ఉంటుంది. స్నేహితుల ప్రభావం కూడా అధికంగానే ఉంటుంది. నలుగురైదుగురు కలిస్తే కొన్ని సార్లు చెడు ప్రభావాలకు లోనయ్యే అవకాశాలు ఉన్నాయి.

వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థుల ఆచార వ్యవహారాలు, భోజన అలవాట్లు, కట్టుబొట్టు వేర్వేరుగా ఉంటాయి. ప్రాంతాలు వేరైనా.. అందరూ ఒక్కటే అనే విషయాన్ని మరిచి పోకూడదు. వర్సిటీలో సామాన్యుడు మొదలుకుని హైకోర్టు, సుప్రీమ్ కోర్టు జడ్జిల పిల్లలు కూడా చదువుతున్నారు.

న్యాయ శాస్త్రం అభ్యసించే విద్యార్థులు చిన్నపిల్లల మనస్తత్వం నుంచి బయట పడాలి.

వ్యక్తిత్వ వికాసం పెంచుకుని హుందాగా ప్రవర్తించాలి.

ప్రతి విద్యార్థి నాయ విజ్ఞానం సంపాదించడం పైనే దృష్టి సారించాలి.

మద్యం సేవించడం, పొగ తాగడం లాంటి అలవాట్లు సరదాగా మొదలై.. వ్యసన పరులుగా మార్చేస్తాయి. వాటికి విద్యార్థులు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.



లా విశ్వవిద్యాలయం తరగతి గదిలో విద్యార్థులు

సత్ప్రవర్తనే విద్యార్థికి ఆభరణం



నేటి న్యాయ విద్యార్థులు.. రేపటి న్యాయ నిర్ణేతలనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. న్యాయ విద్యా వ్యవస్థకు ఒక గౌరవం ఉంది. న్యాయ విద్యార్థులను చూసి జాతి గర్వ పడాలంటే వారిలోని ఏ లోపాన్ని సమాజం వేలెత్తి చూపించకూడదు. మంచి ప్రవర్తన విద్యార్థికి ఆభరణం లాంటిది. అలాంటి వారికి సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. ఇక్కడ చదువుకున్న విద్యార్థులంతా రేపు సమాజాన్ని భవిష్యత్తులోకి నడిపించగల సమర్థులు కాబోతున్నారు. అందువల్ల సత్ప్రవర్తనతో మెలగుతూ తల్లిదండ్రులు, విద్యాసంస్థకు పేరు తేవాలి.

– సీపీ దయానంద మూర్తి, రిజిస్ట్రార్, డీఎస్ఎన్ఎల్‌యూ

ప్రగతి పథంలో పయనించాలి..



వర్సిటీలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు. కొంత మంది సామాన్యులు, మరికొందరు ధనికులు ఉన్నారు. వారి మధ్య కొన్నిసార్లు సామరస్యం కొరవడుతోంది. నేను, ఫ్యాకల్టీ సభ్యులు వారిలో చైతన్యం తేవడానికి నిత్యం కృషి చేస్తున్నాం. బందీలుగా ఉంచామని విద్యార్థులు అనుకోకూడదు. ఇక్కడికి చదువుకోవడం కోసం వచ్చామనే విషయాన్ని గుర్తించాలి. మేము వారిని 24గంటలు బందీలుగా ఉంచడం లేదు. వారిలోని నైపుణ్యాలను బహిర్గతం చేయడానికి, కళలను ప్రదర్శించడానికి వర్సిటీలో పలు సదుపాయాలు కల్పిస్తున్నాం. క్రీడా మైదానాలు అందుబాటులో ఉన్నాయి. నెలకోసారి సాంస్కృతిక కార్యక్రమాలు, సినిమా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నాం. వీటిని వినియోగించుకుంటే విద్యార్థి ప్రగతి పథంలో పయనించవచ్చు. – కేశవరావు, ఉపకులపతి, డీఎస్ఎన్ఎల్‌యూ

స్థానిక అలవాట్లకు సర్దుబాటు కావాలి



విద్యార్థులు వేర్వేరు ప్రదేశాల నుంచి వచ్చినా స్థానికులతో కలిసి పోవాలి. స్థానిక అలవాట్లకు సర్దుబాటు అవుతూ లక్ష్యాన్ని సాధించే విధంగా వ్యవహార శైలిలో మార్పులు చేసుకోవాలి. లా వర్సిటీలోని విద్యార్థుల్లో 90 నుంచి 95 శాతం మందిలో ఈ లక్షణాలు ఉన్నాయి. కేవలం 5 నుంచి 10శాతం విద్యార్థులు తప్పుదారిలో పయనిస్తున్నారు. వారికి ఏది చెడో.. ఏది మంచో తెలుసు. మంచి దారిలో నడుచుకుని అందరి ప్రశంసలు అందుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది.

– పి.శ్రీదేవి, ప్రొఫెసర్, డీన్, ఎకనమిక్స్, డీఎస్ఎన్ఎల్‌యూ

తెలివితేటలు విద్యమీద మళ్లించాలి



ఇక్కడికి వచ్చిన విద్యార్థుల్లో తెలివి తేటలు పుష్కలంగా ఉన్నాయి. వాటిని సత్కార్యాల వైపు మళ్లించాలి. విలాసవంతమైన జీవితం గడపొచ్చు కాని, దానివల్ల ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు. ఇతరుల ఆచార వ్యవహారాలను గౌరవించాలి. ప్రాంతాలను బట్టి ప్రజల ఆచార వ్యవహారాలు ఆధారపడి ఉంటాయి. ఈ ప్రాంతానికి వచ్చిన విద్యార్థులు ఇక్కడి ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలకు విలువ ఇస్తూ స్థానికులతో సామరస్యం పెంచుకోవాలి. తద్వారా వర్సిటీ అభివృద్ధికి స్థానికుల సహకారం కూడా అందుతుంది.

–నిర్మలాదేవి, ఫ్యాకల్టీ పొలిటికల్ సైన్స్, డీఎస్ఎన్ఎల్‌యూ

సహకారభావం అవసరం



విద్యార్థుల్లో సహకార భావం ఉండాలి. దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలి. కొంత మంది చర్యల వల్ల ఇతర విద్యార్థులు ప్రభావితమవుతున్నారు. ఘర్షణ వాతావరణం విద్యకు ఆటంకం కలిగిస్తుంది. విద్యార్థి పురోగతికి ప్రతిబంధకంగా మారుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి అందుబాటులో మేముంటాం. అదే విధంగా వివిధ కమిటీలు కూడా ఉన్నాయి. వారు కూడా చక్కని సలహాలు, సూచనలు ఇస్తారు.

– నందిని, డీన్ ఎగ్జామినేషన్స్, డీఎస్ఎన్ఎల్‌యూ

ఉత్సాహంగా జిల్లా స్థాయి విలువిద్య, రైఫిల్ షూటింగ్ పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: పి.భోనంగి సంస్కృతి గ్లోబల్‌స్కూల్లో సోమవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్)ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 14, 17 విభాగాల్లో విలువిద్య, రైఫిల్ షూటింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను స్కూల్ ప్రిన్సిపల్ సీతామహాలక్ష్మి, సీఈవో నిశాంత్ ప్రారంభించారు. బాలబాలికల విభాగాల్లో వేర్వేరుగా జరిగిన రైఫిల్ షూటింగ్‌కు 35 మంది, విలువిద్య పోటీలకు 50 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ప్రతిభ చాటిన 20మంది రాష్ట్రస్థాయి రైఫిల్ షూటింగ్, 16 మంది విలువిద్య పోటీలకు ఎంపికయ్యారని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సతీష్ తెలిపారు. క్రీడల పరిశీలకులుగా అహ్మద్‌పాషా, శ్రీదేవి వ్యవహరించారు. స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి మధుబాబు, కోచ్‌లు సూరిబాబు, రాంమోహన్ పాల్గొన్నారు.

★ రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు ఎంపికైన విద్యార్థులు: వరుణ్‌కుమార్, తమన్నా, చిన్మయిశ్రీజ, బి.నరేంద్ర, దుర్గాప్రసాద్.

★ రైఫిల్ షూటింగ్‌లో..: డి.కేతన్, రాశీమిట్టల్, ఆర్.గౌతమ్, కె.రఘు, అశీష్, వి.విద్య.



విలువిద్య పోటీల దృశ్యం

30న జిల్లా సబ్‌జూనియర్ హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా హ్యాండ్‌బాల్ సబ్‌జూనియర్ జట్ల ఎంపిక ఈనెల 30న సాయంత్రం 4 గంటలకు ఇందిరాప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు వైజాగ్ హ్యాండ్‌బాల్ సంఘం కార్యదర్శి గోపి తెలిపారు. క్రీడాకారులు 1-1-2002 తర్వాత పుట్టినవారై ఉండాలన్నారు. ఎంపికల సమయంలో వయస్సు ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలన్నారు. ఎంపికైన జట్టు వచ్చే నెల 2 నుంచి కృష్ణా జిల్లాలో జరగనున్న ఏ.పి.అంతర్ జిల్లాల సబ్‌జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంపికల్లో పాల్గొనాలని కోరారు.

నలుగురు డీటీలకు పదోన్నతి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రెవెన్యూశాఖలో పనిచేస్తోన్న నలుగురు ఉప తహసిల్దార్లకు.. తహసిల్దార్లుగా పదోన్నతి లభించింది. ఈ మేరకు శాఖాపరమైన పదోన్నతుల కమిటీ (డీపీసీ) క్లియరెన్సు ఇచ్చింది. దేవరాపల్లి మండల ఉప తహసిల్దార్‌గా పనిచేస్తోన్న వీరభద్రరావు, కలెక్టరేట్‌లోని యూఎల్‌సీ విభాగం డీటీ వెంకటరావు, ప్రత్యామ్నాయ నావికా స్థావరం (ఎన్ఏవోబీ) భూసేకరణ విభాగం డీటీ కె.వెంకటేశ్వరరావు, ఎన్నికల విభాగంలోని అంజనీకుమారిలకు పదోన్నతులు లభించాయి. జిల్లాలో తహసిల్దార్ పోస్టులు ఖాళీ లేవు. దీంతో వీరికి జోన్-1 పరిధిలో ఉన్న శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో తహసిల్దార్లుగా పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు. ఈ మేరకు అధికారికంగా త్వరలో ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉంది.